# 460.

“దయగల నీ ఆత్మ సమభూమిగల ప్రదేశమందు నన్ను నడిపించును గాక!”

కీర్తనలు 143:10.

1. ఆయన నన్ను నడుపునను - ఆలోచనే నా కాధారం
   నే నేమిచేసిన నెట్లున్నన్ - దేవుని చేయి నన్నడుపును

పల్లవి:ఆయనే నన్ను నడిపించున్ - తన స్వంతచేతితో నడిపించున్
   విశ్వాసముతో తన వెంబడి నే - వెళ్ళెద నన్ను నడుపును

2. ఒకనాడు చిమ్మ చీకటిలో - మరునాడు పూలపొదరింట
   విశ్రాంతిలో కలతలలో నన్ - దేవుని హస్తమే నన్నడుపున్

3. సణుగు గొణుగుల మాని నీ - చేయి పట్టుకొనెద నా ప్రభో
   సదా సంతృప్తితో యుండెద - దేవుని హస్తమే నన్నడుపున్

4. భువిలోన నా పని కాగానే - నీకృపచే జయమరయగనె
   చావునకైన భయపడను - యొర్దానుద్వారా నడిపెదవు